


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కర్నూలు నంద్యాల

గురువారం | 29 మే 2025

పేజీలు 8


## రాజకీయ దిగ్గజం..మహానేత తిరుగులేని మనిషి

# నందమూరి తారక రామారావు

- రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్
- ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు
- ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన మంత్రి ఫరూక్, ఎన్.ఎం.డి.ఫిరోజ్



దివంగత నేత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆధ్వర్యంలో మాజీ సీఎం దివంగత ఎన్టి రామారావు జయంతి వేడుకలు నంద్యాలలోని ఎన్టిఆర్ సర్కిల్‌లో యుగ పురుషులు తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు తారకరామారావు విగ్రహానికి ఫరూక్‌తో పాటు ఎన్ఎండి ఫిరోజ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ అధికారం అన్నది అనుభవించడానికి కాదు ప్రజలకు సేవ చేయడానికి అన్న మానవీయ సిద్ధాంతాన్ని తొలిసారిగా రాజకీయాల్లోకి, పాలనలోకి తెచ్చి ఆచరించి చూపిన మహానీయుడు ఎన్టీ ఆర్ అన్నారు. పేదల కడుపులోని ఆకలిని, బతుకులోని కష్టాలను చూసిన తొలి రాజకీయ నాయకుడు రామారావు అన్నారు ప్రతి తెలుగువాడు గర్వించేలా సినీ, రాజకీయ రంగాలలో ఒక అసాధారణ చరిత్ర సృష్టించిన ఆయన జయంతి సందర్భంగా మిగతా 2లో

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** విప్లవాత్మక నిర్ణయాలతో సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిన మహానీయుడు ఎన్టీఆర్ అని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ తెలుగుజాతి వైభవాన్ని ప్రపంచానికి చాటిన సుప్రసిద్ధ నటులు, ఉమ్మడి ఏపి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1923లో నిమ్మకూరు గ్రామంలో ఎన్టిఆర్ జన్మించారన్నారు. గుడివాడ ఆర్డీఓగా తాను పనిచేసిన సమయంలో నిమ్మకూరు గ్రామాన్ని సందర్శించడం జరిగిందన్నారు. నిమ్మకూరులో సాధారణ కుటుంబంలో జన్మించిన ఎన్టిఆర్ సినీ రంగంలో మహానటుడిగా ఎదిగారన్నారు. ప్రతిబ ఉంటే అవకాశాలు వస్తాయని చెప్పేందుకు ఎన్టిఆర్ జీవితం మంచి ఉదాహరణ అన్నారు. రాజకీయ ప్రవేశం చేసిన 9నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు. అనేక సంస్కరణలతో సంక్షేమ పాలన అందించారన్నారు. రూ.2లకే కిలో బియ్యం ఇస్తూ దేశంలోనే విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. మిగతా 2లో

# సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిన మహానీయుడు

# ఎన్టిఆర్

- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా
- ఘనంగా మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతి వేడుకలు
- ఎన్టిఆర్ విగ్రహానికి నివాళు లర్పించిన కలెక్టర్,టీడీపీ నాయకులు



ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్

# ఘనంగా ఎన్టిఆర్ జయంతి వేడుకలు

- నివాళులర్పించిన కో..ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఛైర్మెన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** తెదేపా వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్, కోడుమూరు టిడిపి ఇంచార్జ డి విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో మిగతా 6లో




ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

## ఉపాధి హామీలో లక్ష్యాలు సాధించని

# అధికారుల పై చర్యలు

- నలుగురు ఎంపీడీఓలు, ఏపీఓలకు షోకాజ్ నోటీసులు జారీ
- కర్నూలు కలెక్టర్ పి.రంజిత్ బాషా

2లో



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

# ఉలిక్కిపడ్డ ప్రయాణికులు

- అర్ధరాత్రి బస్సు పై దాడి చేసిన దుండగులు
- మహిళా ప్రయాణికురాలి తలకు తీవ్రగాయం
- రాత్రివేళలో పోలీసు గస్తీ పై ప్రజల అనుమానం..?

6లో




దుండగులు దాడి చేసిన మదనపల్లె ఆర్టిసి డిపోకు చెందిన సూపర్‌లగ్జరీ బస్సు (ఇన్‌సెట్‌లో) దాడిలో ఉపయోగించిన గంట, గాయపడిన మహిళ భవిష్య

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్నతుంభళం గ్రామ ప్రజలకు దశాబ్ధాల కాలం నుండి ఇళ్ళ స్థలాలు లేక పలువురు పేదలు కొండగొట్టు పైనే ఇళ్ళు ఏర్పాటు చేసుకొని అక్కడే నివాసం ఉంటున్నారని మరికొంత మంది చెరువు కాల్వలు గట్లు పైనే ఇళ్లు నిర్మించుకొని అక్కడే జీవనం కొనసాగిస్తున్నట్లు మిగతా 2లో



- స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్న చిన్నతుంభళం గ్రామవాసులు
- గ్రామ జనాభా 12.500వేలుకు పైగానే ఓటర్లు నేటికీ 3.వేలు800లకు పైనే..
- దశాబ్ధాలుగా ఇళ్లస్థలాలకు నోచుకోలేని బడుగులు..
- కొండగట్టు చెరువు కాల్వలు గట్లు పైన జననివాసాలు..ఇబ్బందులు పడుతున్న పేదోళ్ళు..
- త్రాగు నీరు లేక అవస్థలు పడుతున్న జనం..
- నిత్యావసర సరుకులు.. పంట ఉత్పత్తులను తీసు కెళ్ళాలన్న కొండ పై నుంచి కిందకు ఎక్కిదిగాల్సిందే

# పేదల గూడు

# కొండపైనే..!!



## రాజకీయ దిగ్గజం..మహానేత తిరుగులేని మనిషి

# నందమూరి తారక రామారావు

(మొదటి పేజీ తరువాయి)

ఆ విశ్వవిఖ్యాతుని ఆదర్శాలను, సామాన్యు డిగా జన్మించి అసామాన్య చరిత్రను సృష్టించిన మహనీయుడు రామారావు అన్నారు. రాజకీయ చైతన్యానికి నాంది పలికి తెలుగువారి జీవనగతినే మార్చార ని, సంస్కరణల ద్వారా ఎందరో పేదలకు న్యాయం జరిగిందన్నారు. ఆస్తిలో ఆడ పిల్లలకు సమాన హక్కు, రెండు రూపాయ లకే కిలో బియ్యం, మండల వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజారంజకమైన పాలన అందించిన నాయ కుడు, తెలుగుదేశం పార్టీ స్థాపనతో దేశంలోనే మొదటిసారిగా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారు. ప్రజల వద్దకు పాలనతో పాలకుడు అంటే ప్రజలకు సేవకుడు ఎన్టీఆర్ అని రాష్ట్ర మంత్రి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు, ఏవీఆర్‌ప్రసాద్, బాబన్, టీడీపీ పట్టణ అధ్యక్షులు మనియార్ ఖలీల్, మండల అధ్యక్షులు విశ్వనాథ్‌రెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ ఖండే శ్యామ్‌సుందర్‌లాల్, శ్రీదేవి, జైనాబి, నాగార్జున, పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎన్ఎండి ఫిరోజ్

## జడ్పిలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ మినీ సమావేశ భవనంలో ముఖ్య కార్య నిర్వాహణాధికారి, ఉప ముఖ్య కార్య నిర్వహణాధికారి అధ్యక్షతన ఎన్టీ రామారావు జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సిఈఓ నాసరరెడ్డి మాట్లాడుతూ నందమూరి తారక రామారావు మాజీ ముఖ్యమంత్రిగా, పెద్ద సినిమా నటుడుగా, సినిమా నిర్మాతగా ప్రపంచ వ్యాప్తంగా పేరు ఘడించారన్నారు. 1982లో తెదేపా పార్టీని స్థాపించి తెలుగు గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడన్నారు. రూ.2లకు కిలో బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, సమితిలను మండలాలుగా మార్చి రాష్ట్ర అభివృద్ధికి ఆయన ఎనలేని సేవలు చేశారన్నారు. అంతకుముందు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కర్నూలు మండల ప్రజాపరిషత్తు కార్యాలయం నందు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రఘునాథ్, పరిపాలనాధికారి చంద్రశేఖర్ రెడ్డి, సిబ్బంది, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.





ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న ఎంపిడిఓ, సిబ్బంది, ఎన్టీఆర్ జయంతిలో పాల్గొన్న జడ్పి సిబ్బంది

## సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిన మహనీయుడు ఎన్టీఆర్

(మొదటి పేజీ తరువాయి)

సినిమా రంగంలో ఆయన చేసిన సినిమాలు, నటించిన ప్రాతల ద్వారా జీవితంలో ఎన్నో పాఠాలు నేర్పించాయన్నారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడులాంటి పాత్రల్లో ఆయనను చూసినప్పుడు దేవుడంటే ఇలాగే ఉంటాడని అనిపిస్తుందన్నారు. జెసి నవ్య మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ సామాన్య కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదిగారన్నారు. తెలుగు ప్రజల హృదయాల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. కమీషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ పేదప్రజల కోసం రూ.2లకే కిలో బియ్యం ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. కళాకారుడు మద్దయ్య ఎన్టీఆర్ సినిమాల్లోని పాటలను పాడి అందరిని ఉల్లాస పరిచారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. అంతకుముందు కలెక్టరేట్ కార్యాలయం ముందున్న ఎన్టీఆర్ విగ్రహానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, సెట్కూరు సిఈఓ వేణుగోపాల్, జిల్లా టూరిజం అధికారి విజయ, విద్యా శాఖ అధికారి శామ్యూల్‌పాల్, జిల్లా అధికారుల, నగర కార్పొరేటర్ పరమేష్, పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న అధికారులు

## ఉపాధి హామీలో లక్ష్యాలు సాధించని అధికారులపై చర్యలు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఉపాధి హామీలో లక్ష్యాలు సాధించని అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం ఉపాధి హామీ పథకం అమలుపై స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓలు, ఏపిడిలు, ఏపిఓలు తదితర అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు సంబంధించి ప్రతిరోజు 1లక్ష50వేల మంది కూలీలకు పనులు కల్పించే విధంగా లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందన్నారు. బుధవారం పనులకు కల్పించి నిర్దేంచిన లక్ష్యాల్లో గోనెగండ్ల, తుగ్గలి, ఆదోని, పత్తికొండ మండలాలు చాలా వెనుకబడి ఉన్నారన్నారు. కూలీలకు పనులు కల్పించడంలో మద్దికెర, సి బెళగల్, తుగ్గలి, గూడూరు, పత్తికొండ, వెల్దుర్తి మండలాల్లో 60శాతంపైగా పనులు కల్పించి చాలా బాగా పురోగతి సాధించాయన్నారు. హాలహర్వి, కౌతాళం, హొళగుంద, గోనెగండ్ల లాంటి మండలాలు మాత్రం 40శాతం లోపల పనులు కల్పిస్తూ చాలా వెనుకబడి ఉన్నారన్నారు. ఏప్రిల్ నుండి జూన్ వరకు కేటాయించిన లక్ష్యాలకు గాను ఇప్పటివరకు 40శాతం కంటే తక్కువ లక్ష్యాలను సాధించిన హాలహర్వి, కౌతాళం, హొళగుంద, గోనెగండ్ల మండలాల ఎంపిడిఓ, ఏపిఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు. మే మాసంలో 80 శాతం వరకు నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తే మిగిలిన లక్ష్యాలను సాధించేందుకు సులువుగా ఉంటుందని లేదంటే ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. ఎమ్మిగనూరు, ఆదోని, ఆస్పరి, నందవరం, ఓర్వకల్లు, ఆలూరు, పెద్దకడుబూరు మండలాలు 50శాతంలోపు లక్ష్యాలు సాధించారని పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓలను ఆదేశించారు. కౌతాళం మండలంలో ఉపాధి పనుల్లో ఎందుకు పురోగతి లేదని నివేదిక సమర్పించాలని పిడిని ఆదేశించారు. ఫారంపాండ్స్ పనులు పూర్తి చేయడంలో మద్దికెర మండలం బాగా చేశారని కలెక్టర్ మద్దికెర ఎంపిడిఓను అభినందించారు. గోకులం నిర్మాణాలకు సంబంధించి పనులు పూర్తి చేయడంలో వెల్దుర్తి, కల్లూరు, దేవనకొండ, సి బెళగల్, ఓర్వకల్లు, కర్నూలు మండలాలు చాలా వెనుకబడి ఉన్నాయని పురోగతి తీసుకురావాలన్నారు. జూన్ మొదటి వారంలోపు గోకులం నిర్మాణాలు పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డ్వామా పిడి వెంకట రమణయ్య, అన్ని మండలాల ఎంపిడిఓలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం లోపిస్తే చర్యలు తప్పవు

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :**

వర్షాకాలంలో భాగంగా మండలంలోని గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్యం లోపిస్తే చర్యలు తప్పవని మం డల విస్తరణ అధికారి తాహెర్ హుస్సేన్ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందిని హెచ్చరించారు. మేజర్ న్యూస్ లో ప్రచురితమైన "మురుగును తొలగించండి" అనే శీర్షికకు స్పందించి బుధవారం మండల ప్రజా పరిషద్ చాగలమర్రి నందు పంచాయతీ కార్యదర్శులకు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు పారిశుద్ధ్యం పై రాబోవు వర్షాకాల పరిస్థితిల గురించి గ్రామంలో తీసుకోవాల్సినటు వంటి చర్యలను ఎస్ డబ్ల్యు పిసిల నిర్వహణ పై, స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమము లో భాగముగా జూన్ మాసంలో నిర్వహణ నీరు మీరు గురించి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి తహెర్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్స్, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, ఎంసిఓ రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల గూడు కొండపైనే..!!

(మొదటి పేజీ తరువాయి)

గ్రామస్తులు తెల్పుతున్నారు. గ్రామస్తులు తెలిపిన సమాచారం మేరకు.. చిన్నతుంబళం గ్రామంలో గ్రామ జనాభా 12.500లకు పైగానే ఓటర్లు 3.800 లకు పైగానే ఉన్నట్లు చెబుతున్నారు. కొన్ని వందల కుటుంబాలు కొండగొట్టుపైనే జనివాసాలు ఉండటం వలన నిత్యావసర సరుకులు. రైతులు పండించిన పంట ఉత్పత్తులను కొండగొట్టుపైకి తీసు కెళ్ళాలన్న తీసుకొని రావాలన్న అనేక ఇక్కట్లకు గురి కావాల్సి వస్తోందని. అలాగే మంచినీరు తెచ్చుకోవాలన్న కిందకి పైకి పోవాలన్నా కీళ్ల నొప్పులతో బాధలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షకాలం వచ్చిందంటే ఒకొక్కసారి కొండచరియలు విరిగి పడి కొండ కింద ఉన్న ఇళ్లపై పడిన సంఘటనలు చోటు చేసుకున్నా యని గ్రామంలోని ప్రజలు తెల్పుతున్నారు. అదే విధంగా కొంత మంది చెరువు కాల్వ గట్టు పై ఇళ్లు నిర్మించు కోవడం వల్ల పెద్ద పెద్ద విషసర్పాలు తమ ఇళ్ళలోకి చేరుతుండడం వల్ల తామంతా ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నామని వాపో తున్నారు. గతంలో 2004 సంవత్సరంలో మాత్రం అతికొద్ది మందికి మాత్రమే ఇళ్ళ స్థలాలు ఇచ్చారని ఆ తరువాత ఎవ్వరికీ ఇంటి స్థల పట్టాలు ఇవ్వలేదని



గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత జగనన్న ప్రభుత్వంలో కూడా తాము ఇంటి స్థలాలకు అప్లై చేసుకున్న ఇంటి స్థలాలు మంజూరు కాలేదని ఇంటి నిర్మాణాలకు నోచుకోలేక పోయామని ఇప్పుడు నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంలోనైనా తమ కష్టాలు తీరుతాయని ఆశగా ఎదురు చూస్తున్నామని కన్నీరు మున్నీరైయ్యారు. గ్రామంలో సరియైన డ్రైనేజీ లేక మురుగునీరంతా రోడ్లపైకి చేరుతున్న అటు సర్పంచ్ ఇటు గ్రామపంచాయతీ కార్యదర్శి కాని అధికారులు ప్రజాప్రతినిధులు కూడా పట్టించుకోకపోవడం లేదని, ఇక్కడ ఉన్న కష్టాలు చిన్నతుంబళం గ్రామ ప్రజలకు శాపంగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఏది తెచ్చుకోవాలన్న కొండ పై నుండి కిందికి



పైకి వెళ్ళవలసి ఉంటుందని సరైన రోడ్డు లేకుండా ఉండడంతో ఇండ్ల మధ్య ఉన్న చిన్న చిన్న సందులలో నుండి నడక సాగిస్తున్నామని తెలిపారు.వర్షకాలం వచ్చిందంటే సందుల్లో బురదమయం కావడంతో జారిపడుతూ అవస్థలు పడుతున్నామని ,నడవడానికి సరైన రోడ్లు,లేక త్రాగడానికి నీటి వసతి లేక ఉండడానికి వసతి గృహాలు లేక ఏ సమయంలో ఏం జరుగుతుందో నన్న సందేహంతో జీవితాలు కొనసాగిస్తున్నామని తమ కష్టాలను ఏ ప్రభుత్వమైన తీరుస్తుందన్న నమ్మకం సన్నగిల్లుతుందని అసహనం వ్యక్తం చేస్తున్నారు.తమ పరిస్థితి పై రాష్ట్ర ప్రభుత్వం ,స్థానిక అధికారులు,నాయకులు దృష్టి సారించి తమకు మౌలిక వసతులను కల్పిస్తారని ఆశగా ఎదురు చూస్తున్నామని కన్నీరుమున్నీరవుతున్నా



రు. ఇప్పటికైనా టిడిపి అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు. జోక్యం కల్పించుకొని తమ గ్రామంలో ఇళ్లు లేని నిరుపేదలకు ఇంటి నివేశ స్థలాలను మంజూరు చేసి పేదలను ఆదుకోవాలని అలాగే గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అలాగే రోడ్లును ఏర్పాటు చేయాలని చిన్నతుంబళం గ్రామస్తులు కోరుతున్నారు.

# జిల్లాలో సినిమా ధియేటర్ల తనిఖీలు

**– రెండు రోజుల పాటు కొనసాగనున్న తనిఖీలు**



**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల జిల్లాలోని సినిమా ధియేటర్లను రెవెన్యూ శాఖ తనిఖీలు చేపట్టింది. బుధవారం నంద్యాల, ఆళ్ళగడ్డ, నందికోట్కూరు, ఆత్మకూరు, బనగానపల్లె, డోన్ నియోజకవర్గాల్లోని సినిమా ధియేటర్లను తహసీల్దార్ల ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, సినిమా ఫోటోగ్రఫి మంత్రి కందు దుర్గేష్‌ల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. నంద్యాల జిల్లా కేంద్రంలో సంగీత్, ప్రతాప్, మినీ ప్రతాప్ దియేటర్లను తహసీల్దార్ ప్రియదర్శిని నేతృత్వంలో తనిఖీలు జరిగాయి. ప్రభుత్వం తనిఖీల్లో భాగంగా ఒక ముసాయిదాను రూపొందించింది. ఆమేరకు తనిఖీల్లో ఆ ముసాయిదాలోని అంశాలను నమోదు చేసుకున్నారు. ప్రభుత్వం రూపొందించిన ముసాయిదాలో ఆయా ధియేటర్ల యాజమాన్యం, ధియేటర్ పేరు, లైసెన్స్ సమాచారం, రెన్యూవల్ సమాచారంతో పాటు ధియేటర్లల్లో అమ్మే టికెట్ ధరలను, స్నాక్స్ ధరలు, ధియేటర్లల్లో అమ్మే ధరలతో పాటు బాత్ రూమ్‌లు, ధియేటర్ల పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం, తదితర అంశాలను అందులో పొందుపరిచారు. అధికార యంత్రాంగం తనిఖీల్లో భాగంగా గుర్తించిన మరింత సమాచారాన్ని ఆ ముసాయిదాలో పొందుపరిచారు. ప్రముఖ సినీ యాక్టర్ అయిన ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నటించిన హర హర వీరమల్లు సినిమా విడుదల నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని ధియేటర్ల యజమానులు తమ డిమాండ్ల సాధనలో భాగంగా ధియేటర్ల మూసి వేతపై తీర్మాణం చేశారు. పవన్ కళ్యాణ్ సినిమా విడుదల నేపథ్యంలో ధియేటర్ల యజమానుల నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ క్రమంలో ఉప ముఖ్యమంత్రి పాత్రికేయుల సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావించిన విషయం పాఠకులకు విధితమే. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ పెద్దలు ధియేటర్ల మూసివేత ఒక కుట్రగా భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సినిమా ధియేటర్ల నిర్వహణపై పవన్ కళ్యాణ్ తనదైన శైలిలో స్పందించారు. ఆ శాఖ మంత్రి నుంచి ధియేటర్లపై నివేదికను కోరినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అధికార యంత్రాంగం తనిఖీలను చేపట్టింది. మూడు రోజుల పాటు తనిఖీలను నిర్వహించి ఆ నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేయనున్నారు.

# ఈఓఆర్‌డి బాలకృష్ణుడికి సత్కారం



బాలకృష్ణుడిని సత్కరించిన అధికారులు, సిబ్బంది

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** ప్యాపిలి మండల ఈఓఆర్‌డిగా విధులు నిర్వహిస్తున్న బాలకృష్ణుడుని స్థానిక అధికారులు, సిబ్బంది పూలమాలలు, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్యాపిలి ఈఓఆర్‌డిగా విధులు నిర్వహిస్తున్న బాలకృష్ణుడు సత్యసాయి జిల్లా, సికె.పల్లి ఎంపిడిఓగా పదోన్నతిపై బదిలీ కావడంతో బుధవారం స్థానికంగా ఉన్న అధికారులు, సిబ్బంది పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, పిఆర్ ఏఈ ప్రభాకర్‌రెడ్డి, ఈఓ శివశంకర్‌గౌడ్, పంచాయితీ కార్యదర్శులు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 90 శాతం సబ్సీడీతో విత్తనాలు అందించాలి



వినతిపత్రం అందచేస్తున్న వ్యకాస, రైతు సంఘం నాయకులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** అన్నిరకాల విత్తనాలు 90శాతం సబ్సీడీతో రైతులకు అందించాలని ఏపి వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న, ఏపి రైతు సంఘం మండల కార్యదర్శి ఎస్ మధుసూదన్, మాసుం బాష, మల్లేష్‌లు డిమాండ్ చేశారు. బుధవారం నన్నూరు గ్రామ సచివాలయంలో వ్యవసాయ అధికారికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ముందుగానే మొదలవుతున్న నేపథ్యంలో రైతులకు అన్ని రకాల విత్తనాలు 90శాతం సబ్సీడీతో ఇవ్వాలన్నారు. గత కొన్నేళ్లుగా అతివృష్టి, అనావృష్టి వల్ల రైతులు భూములను సాగు చేసి లక్షలాది రూపాయలు అప్పులు చేసి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బడా కార్పొరేట్ సంస్థలు రైతులను మభ్య పెట్టి తమ లాభాలు సంపాదించుకోవడం కోసం నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు మార్కెట్‌లోకి తెచ్చి విక్రయిస్తున్నారని విమర్శించారు. నకిలీ విత్తనాలపై గట్టి నిఘా ఉంచాలన్నారు. అలాగే రైతులకు రుణాలను రూ.2లక్షల వరకు మాఫీ చేయాలని, అన్నదాత సుఖీభవ తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని వాటిని కౌలు రైతులకు కూడా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న మద్దయ్య, ఆంజనేయులు, హరి, జయకుమార్, రైతులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం,మానసిక ప్రశాంతత



**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** ప్రతి వ్యక్తి తన జీవితంలో ఆరోగ్యంగా ఉండాలంటే యోగా ఎంతో అవసరమని కోవెలకుంట్ల ఎంపీడీఓ వరప్రసాద్ రావు అన్నారు. బుధవారం కోవెలకుంట్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే యోగా అవసరమని అన్నారు. ఒత్తిడి, తదితర సమస్యలు ఉంటే యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని దీంతో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా జీవించ వచ్చని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా యోగా చేయడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా జీవించ వచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి ప్రకాష్ నాయుడు, విద్యార్థులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# యోగా, ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం



యోగా చేస్తున్న అధికారులు, ప్రజలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మనిషి దయనందిక జీవితంలో యోగా, ధ్యానం చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని వైద్యాధికారి డా.భగవాన్ దాస్, ఎంపీడీఓ మహమ్మద్ దౌలాలు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మహానంది మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో సిబ్బంది యోగా చేశారు. బుధవారం యోగా గురువులు పాల్గొని సిబ్బందితో పాటు గ్రామ ప్రజలకు యోగా సాధన చేయించారు. ఈ సందర్భంగా యోగా గురువులు మాట్లాడుతూ యోగా దినచర్యలో భాగంగా ప్రతి ఒక్కరు సాధన చేయడం వల్ల దీర్ఘకాలిక రోగాలను నయం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీటీసీ మహేశ్వర్ రెడ్డి, ఎంఈఓ రామసుబ్బయ్య, ఎంపీహెచ్‌ఈఓ హుస్సేన్ రెడ్డి, కార్యదర్శులు భాస్కర్, ఇర్ఫాన్, వెంకటయ్య, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# పట్టుబడ్డ వాహనాలు వేలం

**– లక్షల్లో ప్రభుత్వానికి ఆదాయం – అక్రమకర్ణాటక మద్యం ధ్వంసం**



: వేలాలను వేయిస్తున్న ఎక్సైంజ్ పోలీసులు

**కోసిగి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కోసిగిలో ఎక్సైంజ్ స్టేషన్ పరిధిలో అక్రమ కర్ణాటక మద్యం తరలిస్తున్న సీజ్ చేసిన వాహనాలను బుధవారం వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో ఎక్సైంజ్ భార్గవరెడ్డి ఆధ్వర్యంలో ఎక్సైంజ్ సూపరిండెంట్ రామకృష్ణారెడ్డి సమక్షంలో బహిరంగ వేలాలను అక్రమ కర్ణాటమద్యం ద్వంసంను చేపట్టడం జరిగింది. ఈ వేలాలో 45వాహనాలను వేలాలు చేపట్టడంతో 45 వాహనాలు అమ్ముడు పోవడం జరిగిందన్నారు. దీనితో ప్రభుత్వానికి లక్షల్లో ఆదాయం రావడం జరిగిందన్నారు. అలాగే అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న మద్యాన్ని సీజ్ చేయడంతో 320లీటర్ల అక్రమ మద్యంను ద్వంసం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైంజ్ యస్ఐ కార్తీక్‌సాగర్, నాగేంద్ర హెడ్‌కానిస్టేబుల్ కిషోర్‌కుమార్ కానిస్టేబుళ్ళు మునిరంగుడు, భరత్, రవి పాల్గొన్నారు.

# రైతులకు క్రాప్ లోన్ మంజూరు కోసం చర్యలు తీసుకోవాలి – సబ్ కలెక్టర్



**ఆదోని, మేజర్ న్యూస్ :** రైతులకు క్రాప్ లోన్లు మంజూరులో ఏటు వంటి అవరోధాలు కలుగకుండా చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అధికారులను ఆదేశిం చారు. బుధవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, వ్యవసాయశాఖ అధికారులు, బ్యాంకి ంగ్ రంగ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించా రు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు సమ యానికి క్రాప్ లోన్ల కోసం దరఖాస్తు చేసుకుంటే వారు అర్హులైతే వెంటనే రుణం మం జూరు చేయాలన్నారు. రుణాల మంజూరు చేసే విషయంలో రెవిన్యూ సంబంధించిన తహశీల్దార్లతో నివృత్తి చేసుకొని సమస్యను పరిష్కరించి రుణాలను మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని వ్యవసాయశాఖ అధికారి బాలవర్ధిరాజు, ఎమ్మిగనూరు వ్యవసాయ శాఖ అధికారి ఖాద్రి, ఆదోని కెనరా బ్యాంకు చీఫ్ మేనే జర్ రాజేష్, రాజు, మోహన్, డివిజన్లోని తహశీల్దార్లు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్యాలయంలో ఎన్‌టిఆర్ జయంతి



**డోన్, మేజర్‌న్యూస్‌:** పట్టణంలోని విద్యుత్‌శాఖ కార్యాలయం నందు బుధవారం మాజీ ముఖ్యమంత్రి కీశే. నందమూరి తారకరామారావు 102వ జయంతి వేడుకలను ఉద్యోగులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి విద్యుత్‌శాఖ డివిజినల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కమలాకర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ రూరల్ ఏఈ నాగేశ్వరరెడ్డి, రేఖ, జెఈలు జోష్నా, నాగరాజు, ఏఏఓ శేఖర్, జెఏఓలు రమేష్, ఆదిలక్ష్మి, కార్యాలయ సిబ్బంది రామకృష్ణ, చంద్రనాయక్, మద్దిలేటిలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వేణుగోపాల స్వామి ప్రతిష్ఠ మహోత్సవం



**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని గుంతకందాల గ్రామంలో బుధవారం వేణుగోపాల కృష్ణ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి విగ్రహంతో పాటు గరుత్మంతుడు, సరస్వతీదేవి, వినాయక స్వామి, ఆంజనేయ స్వామి వార్ల విగ్రహాలను వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించారు. అలాగే ధ్వజస్తంభ ప్రతిష్ట నిర్వహించారు. ప్రతిష్ట సందర్భంగా నంద్యాల బ్లడ్ బ్యాంక్ కమిటి అచ్చు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంను ఏర్పాటు చేశారు. 150 మంది యువకులు ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. శిబిరాన్ని నంద్యాల టూ టౌన్ ఎస్సై హరిప్రసాద్, బిసి సంక్షేమ సంఘం నాయకులు కుమ్మరి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రఘురాముడు యాదవ్, శ్రీనివాస కుమార్‌లు సందర్శించి దాతలకు సర్టిఫికెట్లను అందజేశారు. వెలుగోడు ఎంపిపీ లాలం రమేష్, అబ్దుల్లాపురం కృష్ణా రెడ్డి, నంద్యాల యాదవ సంఘం నాయకులు పృధ్వీరాజ్, చంద్రస్వామిలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నంద్యాలకు చెందిన డ్యాన్స్ మాస్టర్ మానస, టీచర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శిష్యురాళ్లు క్లాసికల్ పాటలకు నృత్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటి నాయకులు గాండ్ల శివన్న, వెంకటరమణ, పాపన్న, శ్రీనివాసులు, గురుమూర్తి యాదవ్, సుబ్బరాయుడు యాదవ్, నారాయణ యాదవ్, బాలు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

- మూగబోయిన మూగమనసు భరతనాట్యంలో వికసించింది
- భరతనాట్యంలో మెరిసిన వాల్మీకి వనిత
- విధిరాతను తలవంచించిన బాలిక
- ప్రతిభకు ఏదీ అడ్డురాదు

# కోసిగి నుండి మలేషియా వరకు


అవార్డు అందుకుంటున్న వాల్మీకి తనూజ


అవార్డును ప్రధానం చేస్తున్న భరతనాట్యం మండలి సభ్యులు

**కోసిగి మేజర్ న్యూస్:** అక్షరాస్యతలోను, అభివృద్ధిలోను కర్ణాటక సరిహద్దులో ఉన్న కోసిగి గ్రామంలో పుట్టి పుట్టుకతోనే మూగ, చెవిటిగా పుట్టి భరతనాట్యంలో మురిపించి, మరిపించి మలేషియాలో వికసించి కోసిగి పేరును ప్రపంచస్థాయిలో నిలిపించిన వాల్మీకి తనూజ అనే విద్యార్థిని కోసిగి గ్రామానికి చెందిన జిలేబి రంగమ్మ మనవరాలు అయిన వాల్మీకి తనూజ తల్లిదండ్రులు శ్రీధర్, మంజులకు రెండవ సంతానం వాల్మీకి తనూజ జన్మించింది. జిలేబి శ్రీధర్, మంజుల అనే దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు జన్మించడం జరిగింది. ఈ ఇద్దరు పుట్టుకతోనే మూగ, చెవిటిగా పుట్టడంతో తల్లిదండ్రులు చాలా బాధలకు గురయ్యారు. అయితే పిల్లలు చెవిటి, మూగ అయినా.. ప్రతిభలో ఎక్కడా తగ్గకుండా ఇటు చదువులోను, అటు భరతనాట్యంలోను ప్రత్యేక ప్రతిభ కనబర్చారు. వారి ప్రతిభను గుర్తించి ఆదోనిలోని సాయిభారతి స్కూల్‌లో చదివించారు. వాల్మీకి తనూజ చిన్నతనం నుండే భరతనాట్యంపై ఇష్టం ఉండడంతో వివిధ కళాప్రదర్శనలో ప్రతిభ కనబర్చడంతో దేశాయిభక్త నాట్యమండలివారి శిక్షణ భరతనాట్యంపై ఆ విద్యార్థికి ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న తనూజ మలేషియాలో భరతనాట్య ప్రదర్శన ఉండడంతో దేశాయిభక్తనాట్య మండలివారు ఆ విద్యార్థినితోపాటు మరో 10మంది విద్యార్థులను మలేషియాకు తీసుకెళ్ళారు. మలేషియాలో జరిగిన భరతనాట్యంలో అత్యధిక ప్రతిభ కనబర్చి రెండవస్థానంలో నిలిచి కోసిగి గ్రామానికి, పాఠశాలకు, నాట్యమండలికి పేరు ప్రతిష్టలు తీసుకురావడం జరిగింది. పుట్టుకతోనే మూగ, చెవిటిగా పుట్టడంతో దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి పరిపాలనలో ఆరోగ్యశ్రీ కింద ఇద్దరి కూతర్లుకు వైద్యం చేయించడంతో కొద్దికొద్దిగా మాటలు ఇప్పుడు వినిపిస్తున్నాయని దీనితో భరతనాట్యంలో మరింత మెరుగ్గా ప్రతిభ కనబరుస్తుందని తండ్రి జిలేబి శ్రీధర్ తెలిపారు. విదిరాత బాలికకు విధించిన ప్రతిభ అనే పదునైన కత్తితో విధిరాతను తనే మార్చుకుంది. ఇలాంటి మూగమనసులకు ప్రభుత్వం సహాయ సకరాలు అందించాలని తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు. కోసిగి పేరును మలేషియా వరకు చాటిచెప్పిన వాల్మీకి తనూజకు గ్రామస్తులు హర్షం వ్యక్తంచేసి అభినందనలు తెలిపారు.

### ఎర్ర చెరువుకు అప్రోచ్ రోడ్డు వేసి

# రైతుల కష్టాలు తీర్చండి

**చినుకులు పడితే చిత్తడే చిత్తడి**

**బురదమయంగా మారిన ఎర్ర చెరువు రోడ్డు**



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ముత్యాలపాడు గ్రామం సమీపంలో ఉన్న ఎర్ర చెరువుకు అప్రోచ్ రోడ్డు నిర్మించి రైతుల కష్టాలు తీర్చాలని ముత్యాలపాడు ఎర్ర చెరువు కమిటీ సభ్యులతో పాటు చెరువు కట్ట ఎంబడి ఉన్న రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు. వివరాల్లోకెళ్తే ముత్యాలపాడు ఎర్ర చెరువునుండి ఆయకట్టుకు సుమారు 3000 ఎకరాల విస్తీర్ణం సాగునీరు అందిస్తున్నారు. ఈ చెరువు క్రింది భాగంలో మెటల్ రోడ్డు ను వేయడం జరిగింది. ఈ రోడ్డు చిన్నపాటి వర్షం పడితే నీళ్లు నిలబడి బురదమయంగా మారడం జరుగుతుంది. ఈ రోడ్డు వెంబడి వెళ్లాలంటే చాలా కష్టంగా ఉంది. ద్విచక్ర వాహనదారులైతే బురద రోడ్ లో వెళ్లీ జారీ కింద పడడం కాళ్లు చేతులు విరిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. కట్ట వెంబడి సీసీ రోడ్డు నిర్మాణం, బీటీ రోడ్డు చేపట్టి రైతులు ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు. కట్ట వెంబడి అప్రోచ్ రోడ్డు నిర్మాణం మైనర్ ఇరిగేషన్ అధికారులు చేపట్టి రైతులను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# రైతులకు బిల్లులు ఇవ్వాలి

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** ఎరువులు విత్తనాలను అమ్మే దుకాణ యజమానులు తప్పకుండా కొనుగోలు చేసిన రైతులకు బిల్లులు ఇవ్వాలని మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మంత్రాలయం మండల పరిధిలోని మాలపల్లి సుంకేశ్వరి మాధవరం గ్రామాల్లో ఉన్న ఎరువులు, పురుగుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను స్టాక్ బుక్కులను, బిల్లు బుక్కులను, తదితర కంపెనీ లైసెన్సులు ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంత్రాలయం మండలం లో ఈ సీజన్‌కు సరిపోయే ఎరువులు ఉన్నాయని, రైతులెవ్వరు చిం తించాల్సిన పని లేదన్నారు. అలాగే జిలుగు పిల్లి పెసర, తదితర విత్తనాలను సబ్సిడీపై అందజేస్తామన్నారు. వేరుశెనగ కూడ 50శాతం రాయితీతో అంద


స్టాక్ రిజిష్టర్ రికార్డులను పరిశీలిస్తున్న ఏఓ

జేస్తామని తెలిపారు. పత్తి విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే షాపుల లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు. విత్తనాలు, ఎరవులుకొనుగోలు చేసిన ప్రతి రైతు కూడ బిల్లులు షాపు వారితో తీసుకోవాలన్నారు.

## మహానాడు 2వ రోజు పాల్గొన్న ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి



**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** కడపలో జరుగుతున్న తెలుగుదేశం మహానాడు-2025 కార్యక్రమంలో బుధవారం 2వ రోజు కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డితో పాటు కర్నూలు ఉమ్మడి జిల్లాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవారికి కూడు గూడు, విద్య అందించిన ఘనత ఎన్టీఆర్‌దే



**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** ప్రతి పేద వారికి కూడు గూడు విద్య, వైద్యం అందించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కింద ని మాజీ సర్పంచ్ రఘు నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు సోదరులు నియోజకవర్గ టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. టీడీపీ నాయకులు అలాంబాష, భీమారెడ్డి, కేశయ్య, రాఘవ, ఉరుకుందు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నందమూరి తారకరామారావు జయంతి



**బనగానపల్లెరూరల్ మేజర్,న్యూస్:** విశ్వవిఖ్యాత నటసార్వభౌమ తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకొని బనగానపల్లె పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ రమణ, డిప్యూటీ ఎంపిడిఓ సతీష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తారకరాముడి జయంతిని ఘనంగా నిర్వహించారు. రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## తెలుగుజాతి ఖ్యాతిని పెంచిన మహనీయుడు ఎన్‌టీఆర్

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా ఎన్‌టీఆర్ చిత్రపటానికి ఎంపీడీవో గోపీకృష్ణ, తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి మహనీయుడికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలోనే తెలుగు అన్న, తెలుగు వారు అన్న చిన్న చూపు చూసే తరణంలో వెండి తెర ద్వారా తెలుగు జాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని, వెండి తెరలో వెలుగుతూనే తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సేవలు అందించారని, ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుకు చేసుకున్నారు. అనంతరం కార్యాలయం సిబ్బంది, జూపాడుబంగ్లా పాత్రికేయులు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నారాయణరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ నాగన్న, ఎంపీడీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ మద్దమ్మ, జూనియర్ అసిస్టెంట్ అన్వర్, రమేష్, ఈదూర్‌బాష, తదితరులు పాల్గొన్నారు.


ఎన్‌టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీవో, తహసీల్దార్, అధికారులు

## ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు



**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ప్యాపిలి టిడిపి కార్యాలయం నందు దివంగతనేత ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, 102వ జయంతి వేడుకలను మండల టిడిపి నాయకులు కేక్‌ను కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డోన్ మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ రాజా నారాయణమూర్తి, మాజీ ఎంపిపి తొప్పెల శ్రీనివాసులు, ముస్లిం మైనార్టీ నాయకులు ఖాజాపీరా, టిడిపి నాయకులు నడిగడ్డ నాగేంద్ర, గొల్ల రామ్మోహన్‌యాదవ్, కొంగనపల్లి మధు, గండికోట పెద్ద రామాంజి, మెట్టుపల్లి సుదర్శన్, గడ్డం ప్రసాద్‌రెడ్డి, మధుకుమార్, చల్లా వీరాంజినేయులు, రాజా రవి, ఎస్‌కె.వలి, కడితం ప్రతాప్‌రెడ్డి, బ్యాంక్ శీను, కార్యకర్తలు, ఎన్‌టిఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



బండి ఆత్మకూరు మండలంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్:** రాష్ట్రంలోఅభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపె ట్టి ప్రజలకు అందచేసిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్కే దక్కు తుందని బండి ఆత్మకూరు మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు ముమ్మడి కృష్ణారెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ 102 వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.స్థానిక టిడిపి కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సమా జమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే నమ్మకంతో అన్న ఎన్టీఆర్ తెలుగుదేం పార్టీని స్థాపించారన్నారు. పేదల సంక్షేమానికి ఆద్యుడు ఎన్టీఆర్ అని పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడని అన్నారు. ఎన్టీయార్ చిత్రరంగంలోనే కాకుండా రాజకీయ రంగంలో తనదైన ముద్రవేసి చరిత్ర సృష్టించిన మహావ్యక్తి అని అన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యాన్ని ఎన్టీఆర్ అందించి సంక్షేమానికి పెద్దపీట వేశారని గుర్తుచేశారు.రాయలసీమలో తెలుగుగంగా ప్రాజెక్ట్ స్థాపించిన ఎడారి ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశారని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి నినాదాలు చేశారు. కంచర్ల సురేష్ రెడ్డి ,మైనారిటీ నాయకుడు జాకీర్ ఖాన్,పాల సుబ్బారెడ్డి,మధు, నందయ్య మనోహర్ చౌదరి, చెన్నారెడ్డి,నాగేంద్ర రెడ్డి, లింగాపురం హేమ సుందర్ రెడ్డి, బాబు ,షఫీ,పరశురాం, సద్దాం,రసూల్, ఆంజద్, సింగవరం కలాం, నబీరసూల్,మద్దిగారి భూపాల్, పాపయ్య,మల్లికార్జున ఎల్లయ్య,శ్రీను,నాగేశ్వర రావు, పాల్గొన్నారు.



గడివేములలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**గడివేముల మేజర్ న్యూస్:** గడివేముల మండల కేంద్రంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను గడివేముల మండల టిడిపి కన్వీనర్ దేశం సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎన్టీఆర్ చిత్రపటానికి తెదేపా సీనియర్ నాయకులు దేశం సంజీవరెడ్డి, దేశం నరేంద్ర రెడ్డిలు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూడు, గుడ్డ, నీడ అనే నినాదంతో తెదేపాను స్థాపించి ఆనాడు పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం రాజకీయ చైతన్యం తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేశం రమణారెడ్డి, బిలకల గూడూరు టిడిపి నాయకులు వలి, వెంకటేశ్వర్ రెడ్డి, దుబ్బ శ్రీనివాస్ రెడ్డి, జమ్మి చెట్టు సంజీవరెడ్డి, దేశం కృష్ణారెడ్డి, వికలాంగుల అధ్యక్షుడు దేశం రమణారెడ్డి, హమీద్ తదితరులు పాల్గొన్నారు.



**కల్లూరు, మేజర్న్యూస్ :** కల్లూరు మండలం దొడ్డిపాడు గ్రామంలో బుధవారం విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నటరత్న పద్మశ్రీ స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలోని నాయకులు ఎన్టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్బంగా నాయకులు ఎన్టి రామారావు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు మహబూబ్ బాషా, ధనుంజయుడు, రవి, కాసీం, సుధాకర్, రఫీ, చిన్నసాలు, ఈశ్వర్రెడ్డి, అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎన్టిఆర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న యార్డు కార్యదర్శి జయలక్ష్మి

**కర్నూలు టౌన్, మేజర్న్యూస్ :** నగరంలోని మార్కెట్యార్డులో టిడిపి వ్యవస్థాపకులు, మాజీ సిఎం స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మార్కెట్ యార్డు కార్యదర్శి ఎం జయలక్ష్మి ఎన్టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఎన్టిఆర్ చేసిన సేవలను ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



**డోన్రూరల్, మేజర్న్యూస్:** నందమూరి బాలకృష్ణ, జూనియర్ ఎన్టిఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో బుధవారం కీశే.నందమూరి తారకరామారావు 102వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఎన్బికె, జూ.. ఎన్టిఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు మంగలి నగేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కీశే.ఎన్టిఆర్ జయంతి సందర్భంగా పట్టణంలోని శేగు టాకీస్ దగ్గర, నగేష్ హెయిర్స్టైల్ వద్ద ఎన్టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీస్టాల్ కాశీం, ఖాజా, హుస్సేన్, మాలిక్, సాల్మన్, రాజు, ఎర్రమల, బాలు, జాఫర్, హుస్సేన్, అభిమానులు పాల్గొన్నారు.



ఎన్టిఆర్కు నివాళులర్పిస్తున్న కళాకారులు

**కర్నూలు కల్చరల్, మేజర్న్యూస్ :** ఎన్టిఆర్ నటన రంగస్థల కళాకారులకు ఒక వరంలాంటిదని పలువురు కళాకారులు కొనియాడారు. బుధవారం టీజీవి కళాక్షేత్రంలో ఉదయం ఎన్టిఆర్ 102వ జయంతి సభ జరిగింది. కార్యక్రమానికి టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య అధ్యక్షత వహించారు. ముందుగా ఎన్టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా పలువురు కళాకారులు మాట్లాడుతూ ఎన్టిఆర్ నటనలు, పౌరాణిక, సాంఘీక, చారిత్రక సినిమాల్లో ఒక ప్రత్యేక నటనతో ఆకట్టుకున్నారన్నారు. కోట్లాదిమంది తెలుగు ప్రజలు ఆయనను శ్రీరామునిగా, శ్రీ కృష్ణుడిగా ఆరాధించారన్నారు. రామారావు జీవితం నటులకు ఒక మార్గదర్శకం అన్నారు. రంగస్థల కళాకారులు, మహమ్మద్ మియా, జీవి శ్రీనివాసరెడ్డి, పాండురంగయ్య, వివి రమణారెడ్డి,యాగంటి ఈశ్వరప్ప, బలరాముడు, కెవి రమణ, ఈశ్వరయ్య, రాజారత్నం, కృష్ణ పాల్గొన్నారు.



ఎన్టిఆర్కు నివాళులర్పించిన కమీషనర్, అధికారులు

**కర్నూలు నగరం, మేజర్న్యూస్ :** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు నేటి తరానికి ఆదర్శప్రాయుడని నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు అన్నారు. బుధవారం ఎన్టిఆర్ జయంతి పురస్కరించుకుని నగరపాలక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్బంగా కమీషనర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం గూడు, కూడు, గుడ్డ అందించిన మహోన్నత వ్యక్తి అన్నారు. పేదలకు రూ.2లకే కిలో బియ్యం, తాలుక వ్యవస్థ నుండి మండల వ్యవస్థ రూపకల్పన, మహిళలకు సమాన ఆస్తి వాటా హక్కు వంటి గొప్ప సంస్కరణలకు నాంది పలికారని కొనియాడారు. నేటి సమాజం ఆయనను స్పూర్తిగా తీసుకోవాలని కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్జివి కృష్ణ, మేనేజర్ చిన్న రాముడు, ప్రజారోగ్యం అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, సూపరిటెండెంట్లు రామకృష్ణ, స్వర్ణలత, మంజూర్ బాష, సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.



**వెలుగోడు, మేజర్న్యూస్ :** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలను తెదేపా మండల నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అలాగే సీట్ల శ్రీను షాపు వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. ఎన్టీఆర్ జలాశయం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం తెదేపా నాయకులు మాట్లాడుతూ తరాలు మారినా జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహాపురుషుడు నందమూరి తారక రామారావు అని అన్నారు. సామాజిక విప్లవకారులు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు ఆడపడుచులకు అండగా మహిళా సాధికారత, ఆస్తి హక్కును, చట్ట సభల్లో సముచిత స్థానం, పేదవాని సంక్షేమానికి ఆజ్యుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం, పట్టణ అధ్యక్షులు మోమిన్ రసూల్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అమీర్ హంజా, మైనార్టి నాయకులు డా.జాకీర్ హుస్సేన్, హిదాయత్ అలీఖాన్, సయ్యద్, ఆర్యవైశ్య నాయకులు రాము, సంజీవరాయ ప్రసాద్, జూటూరు శ్రీనివాసులు, పట్టణ, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల గుండెచప్పుడు ఎన్టీఆర్

**– ఘనంగా ఎన్టీ రామారావు 102వ జయంతి వేడుకలు**



**ఆత్మకూరు, మేజర్న్యూస్:** వేల ఎకరాల బీడు భూములకు తెలుగుగంగ ద్వారా సాగునీరందించి అన్నదాతగా, అనేక సంక్షేమ పథకాలతో పేదలకు కూడు, గూడు కల్పించి తెలుగుప్రజల గుండెచప్పుడుయ్యాడని డిఎస్పి రామాంజి నాయక్, కమీషనర్ రమేష్బాబు, సిఐ సురేష్ కుమార్ రెడ్డి, ఎస్ఐ నారాయణ రెడ్డి, టిడిపి పట్టణ, మండల అధ్యక్షులు వేణుగోపాల్, రవీంద్రబాబు, సీనియర్ నాయకులు శివప్రసాద్ రెడ్డి, అబ్దుల్లాపురం బాష, గిరిరాజు, విరఎస్పి చైర్మన్ మల్లికార్జున రెడ్డిలు అన్నారు. బుధవారం దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామరావు 102వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని గౌడు సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులంతా కలిసి విగ్రహం వద్ద కేక్ కట్చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలుగువారి ఆత్మగౌరవం, రైతుల పాలిట అన్నదాత ఎన్టీరామరావు అని అన్నారు. ఆత్మకూరు ప్రాంత రైతుల చిరకాలవాంచ సిద్దాపురం ఎత్తిపోతల పథకాన్ని పట్టువీడని విక్రమార్కుడిల పోరాడి చంద్రబాబు నాయుడు సహకారంతో పూర్తి చేసి రైతుల కుటుంబాల్లో వెలుగులు నింపిన రైతు బాంధవుడు శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. శ్రీశైలం నియోజకవర్గ ప్రజల, రైతుల కష్టనష్టాలు దగ్గరుండి చూసిన బుడ్డా వెంగళ రెడ్డి సిద్దాపురం ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుడితే తండ్రికి దగ్గ కుమాడిగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సిద్దాపురం ఎత్తిపోతలను పూర్తి సాగునీరందించి నియోజకవర్గ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



**నంద్యాల కల్చరల్ , మేజర్న్యూస్ :** నంద్యాల పట్టణం బొమ్మలసత్రంలోని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో బుధవారం స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నంద్యాల ఎంపీ, లోక్సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బైరెడ్డి శబరి ఆదేశాల మేరకు సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్రెడ్డి, సీనియర్ పాత్రికేయులు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా గౌరవాధ్యక్షులు శశిశేఖర్శర్మ, టీడీపీ నాయకులు అజయ్ తదితరులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం చెట్లు కొట్టుకునేందుకు అనుమతులు ఇవ్వండి

**రైతు సాలన్న ప్రభుత్వానికి విన్నపం**



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి ముఖ్యమంత్రిగా పనిచేసే వైయస్ రాజశేఖర్ రెడ్డి దళిత బడుగు బలహీన వర్గాల పొలాలలో ఎర్రచందనం మొక్కలు నాటుకునేందుకు అనుమతి ఇచ్చారు. ఆనాడు నుండి నేటి వరకు మండలంలోని డి వనిపెంట పొలిమేరలోని సర్వే నంబర్ 441 ఉప్పల్పాటి సాలన్న అనే దళిత రైతు 72 ఎర్రచందనం మొక్కలను నాటడం జరిగింది. ఆ మొక్కలు ఇప్పటివరకు ఏపుగా పెరిగి గాలివానకు పడిపోతున్నాయని ఆ చెట్లను అమ్ముకునేందుకు వాల్టా చట్టం ద్వారా అనుమతి ఇవ్వాలని రైతు సాలన్న తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా అనుమతులు ఇవ్వకుండా సతాయిస్తున్నారని సాలన్న వాపోయారు. పడిపోయిన చెట్లతోపాటు పొలంలో ఉన్న చెట్లను కూడా అమ్ముకునేందుకు అనుమతులు ఇవ్వాలని ఆయన సంబంధిత అధికారులను కార్యాలయాలు చుట్టూ తిరిగిన అనుమతి ఇవ్వడం లేదని వాపోయారు. గాలివానకు పడిపోయిన చెట్లు అలాగే ఉంటే చెదులు పట్టే అవకాశం ఉందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అనుమతులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

## ఆళ్లగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై ఆర్డీవో సమీక్ష



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** నంద్యాలరెవెన్యూ డివిజనల్ అధికారి విశ్వనాథ్ బుధవారం ఆళ్లగడ్డ నియోజకవర్గం అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్నిమండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు ,మండల స్థాయి అధికారులు, పంచాయతీ సెక్రటరీలో, వీఆర్వోలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో విశ్వనాథ్ మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ఉన్న సమస్యలు అభివృద్ధి గురించి కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం ఒక ప్రత్యేక విజన్తో ముందుకు వెళుతున్నదని తెలిపారు. ఈ సమావేశంలో ఆళ్లగడ్డ ఎంపీడీవో మహబూబ్ఖాన్, తాసిల్దార్జ్యోతి రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఎపిజిబి ద్వారా రైతులకు ఋణాలు మంజూరు

**పెద్దకడుబూరు ఎపిజిబి మేనేజర్ నిరంజన్ రెడ్డి వెల్లడి..**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** 2024-2025 సంవత్సరానికి ఖరీఫ్ సీజన్ కుగాను పెద్దకడుబూరు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ద్వారా ఏడు గ్రామాలకు సంబంధించిన చిన్న. సన్నకారు రైతులకు సుమారుగా రూ18కోట్ల 65లక్షలు.26వేలు ఋణాలు ఇవ్వడం జరుగిందని పెద్దకడుబూరు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నిరంజన్ రెడ్డి బుధవారం విలేకరులకు తెలిపారు. అలాగే ఇంకా రైతులకు ఋణాలు మంజూరు చేస్తామని తెలిపారు.

## యోగాంధ్ర పై తుగ్గలిలో ర్యాలీ




**తుగ్గలి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన తుగ్గలిలో యోగాంధ్రపై ఎంపీపీ రామాంజనమ్మ,ఎంపీడీవో విశ్వమోహన్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి బుధవారం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విశ్వమోహన్ మాట్లాడుతూ మే 21 నుండి జూన్ 21 వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలన్నారు. అదేవిధంగా యోగా అందరిలో పాల్గొనే వారు సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి




అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శివశంకరుడు

**బనగానపల్లెరూరల్మేజర్,న్యూస్ః** ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలని టంగుటూరు ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శివశంకర్ తెలిపారు. గురువారంనాడు రుతుక్రమం , ఆరోగ్యం, మరియు పరిశుభ్రత దినోత్సవాన్ని డాక్టర్ సి.హెచ్ శివశంకరుడు ఆధ్వర్యంలో టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బనగానపల్లె నాల్గవ సచివాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుతుక్రమం అనేది స్త్రీల జీవితంలో సహజమైన ప్రక్రియ అని భారత దేశంలో అధిక ప్రాంతాలలో ఈ అంశం గురించి సరైన అవగాహన లేదని ఇందు కోసం మన దేశంలో అనేక ప్రాంతాలలో ప్రభుత్వం మే 28వ తేదీన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. పరిశుభ్రతను పాటించడం శానిటరీ న్యాప్కిన్ వాడటం, ప్రతిసారి సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో కిశోర బాలికలకు శానిటరీ న్యాప్కిన్స్ ఉచితంగా అందజేస్తున్నారని తెలిపారు. హెల్త్ ఎడ్యుకేటర్ సరస్వతి, ఎంఎల్హెచ్పి రమేష్, ఎ.ఎన్.ఎం నాగలక్ష్మి, అంగన్వాడి టీచర్ ప్రసన్న, ఆశా వర్కర్లు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## గోనెగండ్లలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలోబుధవారందివంగత నేత మాజీ సీఎం ఎన్టీఆర్ 102 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం నాయకులు ఆయన చిత్రపటానికి పూల వేసి నివాళ్లు అర్పించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఆయన రాష్ట్రనికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మహిళలకు ఆస్తిలో సమానహక్కులను కల్పించారాని,



చిత్రపటానికి పూల వేసి నివాళి అర్పిస్తున్న టీడీపీ నాయకులు

పటేల్ పట్వారివ్యవస్థను రద్దు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. రాష్ట్రంలో బీసీ అబేంద్కర్గా ఆయన స్థానం సంపాధిం చారని తెలిపారు. తెలుగుజాతి ఉన్నంత వరకు ఆయన పేరు నిలిచి ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు గోనెగండ్ల పట్టణ అధ్యక్షుడు రమేష్ నాయుడు, నూరహ్మద్, ఎస్ఎన్ మాబువలి, టయోటా ఉసేన్, కడపల వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

(మొదటిపేజి తరువాయి..)

ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్రెడ్డి మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మకుటం లేని కథానాయకుడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు అన్నారు. అనంతరం ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తదనంతరం కేక్ కట్ చేసి ఒకరినొకరు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీ,,శే నందమూరి తారక రామారావు రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీని 1982 మార్చి 29న స్థాపించి 9 నెలలపాటు రాష్ట్రం మొత్తం కలియతిరిగి తర్వాత జరిగిన ఎన్నికల్లో కనీవినీ ఎరుగనీ మెజార్టీతో పార్టీని గెలిపించి గిన్నిస్బుక్లో స్థానం సంపాదించిన నేత 1983 జనవరి 9న మొట్టమొదటి కాంగ్రేసేతర ముఖ్యమంత్రిగా పదవీ భాధ్యతలు చేపట్టిన మొట్టమొదటి కాంగ్రేసేతర ముఖ్యమంత్రిగా పదవీ భాధ్యతలు చేపట్టి అప్పటి వరకు 35 సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీని మట్టికరిపించారనీ గుర్తుచేశారు. అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రిగా యన్.టి.రామారావు ఒకే సిద్ధాంతాన్ని పాటించారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని తలంచిం నిరుపేద దేవుళ్లకు పట్టెడన్నం పెట్టాలనీ 2రూ.. లకే కిలో బియ్యం, కట్టుకోవడానికి సగందరకే చీర దోపతి, నిరుపేదకు గూడు కల్పించాలన్న ఉద్దేశంతో పక్కాఇళ్లు కట్టించి ఇచ్చారనీ, సాగునీటికోసం ప్రాజెక్టులకు పునాదివేశారు. అనాడు వారు మహిళలకు ఆస్తిలో హక్కు, యస్.సి., యస్.టి., బి.సి.లకు ల వారికి రాజకీయ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో రిజర్వేషన్లు ప్రవేశపెట్టి అమలు చేసినందువల్ల ఈ రోజు ఎంతో మంది బడుగులు రాజకీయంగా ఉన్నత స్థితికి ఎదిగారనీ, మాండలిక రాజ్యాంగాన్ని తీసుకొని వచ్చి పరిపాలనా వికేంద్రీకరణకు బీజం వేశారనీ వారు వివరించారు. నేషనల్ ఫ్రంట్ చైర్మన్ గా దేశరాజకీయాలనే మలుపుతిప్పి కాంగ్రేసేతర ప్రదానిని దేశానికి అందించారనీ, అలాంటి మహానీయుని జన్మదిన వేడుకలను ఈ రోజు కార్యకర్తల మధ్యన జరుపుకోవడానికి ఆనందంగా ఉందనీ, ఈ సందర్భంగా నందమూరి తారక రామారావుకి భారత రత్న ఇవ్వాలనీ కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వారి అడుగుజాడలలో నారా చంద్రబాబునాయుడు పార్టీని ముందుకు నడిపిస్తూ ఈ రోజు పార్టీ తెలుగు రాష్ట్రాలలోనే కాకా ప్రపంచ దేశాలకు విస్తరింపజేశారనీ, వారి తనయులు నారా లోకేష్ యువగళం పాదయాత్ర ద్వారా పార్టీని కాపాడటంలో తనవంతు కృషిచేశారనీ, ఈ రోజు గ్రామగ్రామాన తెలుగుదేశంపార్టీ జెండా రెపరెపలాడుతుందంటే ఆనాడు యన్.టి.ఆర్ చేసిన రూపకల్పన, దానిని చెక్కు చెదరకుండా కాపాడుతున్న నారా చంద్రబాబునాయుడు,నారా లోకేష్ అభినందనీయులనీ వారికి మనమంతా అండగా నిలిచి పార్టీ మనుగడకు సిద్ధంగా ఉండాలనీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పి. హరినాథ్ చౌదరి, యం. ఎల్లప్ప, ఆర్. బాబూరావు, నాగార్జున చౌదరి, బాలవెంకటేశ్వరరెడ్డి, లక్షన్న, వెంకటేశ్వర్లు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉలిక్కిపడ్డ ప్రయాణికులు

**వెల్దుర్తిరూరల్, మేజర్న్యూస్ః** మంగళవారం అర్ధరాత్రి సూపర్ లగ్జరీ ఆర్టిసి బస్సులో హైదరబాద్ నుండి మదనపల్లెకు వెళ్తున్న బస్సుపై, దుండగులు దాడి చేయగా గాఢనిద్రలో ఉన్న ప్రయాణికులు ఉలిక్కి పడ్డారు. అస్సలు ఏమి జరుగుతుందో అని నిద్రలోంచి తేరుకునేలోపు దుండగులు బస్సుపై చేసిన దాడిలో ఓ మహిళా ప్రయాణికురాలి తలకు తీవ్ర రక్తగాయాలైయ్యాయి. వివరాలలోకి వెళితే.. ఏపి40జెడ్0612 నెంబర్ గల మదనపల్లె ఆర్టిసి డిపోకు చెందిన సూపర్లగ్జరీ బస్సు హైదరాబాద్ నుండి బయలుదేరి మదనపల్లెకు వెళ్తూ, దారిమద్యలో వెల్దుర్తి సమీపంలోని 44వ నెంబర్ జాతీయ రహదారిపై లిమ్రాస్ ఫంక్షన్ హాల్ దారిదాపులో ఉన్న ఓ గ్రానైట్ ఫ్యాక్టరీ వద్దకు చేరుకోగానే, దుండగులు గుడిలో ఉపయోగించే గంటతో బస్సుపై దాడి చేశారు. దీంతో నిద్రలో ఉన్న భవిష్య అనే మహిళా ప్రయాణికురాలి నుదిటిపై తీవ్రగాయాలైయ్యాయి. దీంతో అప్రమత్తమైన బస్సు డ్రైవర్ మల్లికార్జున హుటాహుటీన స్థానికంగా ఉన్న వెల్దుర్తి పోలీసుస్టేషన్నకు చేరుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం తీవ్రంగా గాయపడిన భవిష్య అనే మహిళను వెల్దుర్తి సిహెచ్సి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీంతో మహిళకు స్థానిక వైద్యులు మెరుగైన వైద్యం అందించి, ఆమె నుదిట పడిన గాయానికి మూడు కుట్లు వేశారు. అనంతరం ఆర్టీసి డ్రైవర్, క్షతగాత్రులు పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేసి వెళ్ళిపోయినట్లు సమాచారం.

**అంతకుముందు లారీపై దాడిచేసిన దుండగులు :** ఆర్టిసి బస్సుపై దాడి చేయకముందు దుండగులు ఓ లారిపై కూడా దాడి చేసినట్లు సమాచారం. లారిపై దాడిచేసిన కొద్ది సమయానికి మదనపల్లెకు చెందిన ఆర్టిసి సూపర్ లగ్జరీ బస్సు డ్రైవర్పై దాడికి ప్రయత్నించారని, బస్సు 60 కిలోమీటర్ల వేగంలో ఉండటంతో బస్సులో అద్దానికి పక్కనే నిద్రలో ఉన్న కదిరి పట్టణానికి చెందిన మహిళ భవిష్య తలకు తీగ్రగాయమై ఉంటుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. దీంతో 44వ నెంబర్ జాతీయ రహదారిపై గస్తీ ఉండాల్సిన హైవే పోలీసులు అస్సలు గస్తీ తిరుగుతున్నారా లేక ఎక్కడో ఒకచోట రోడ్డుపక్కన పెట్రోలింగ్ వాహనాన్ని నిలుపుకొని పడుకున్నారా అంటూ ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## పోలీస్ స్టేషన్కు బారికేడ్లు వితరణ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు పట్టణ, గ్రామీణ పోలీస్స్టేషన్లకు భారతిసిమెంట్ కంపెనీకి చెందిన 20 బారికేడ్లను వితరణగా అందించారు. బుధవారం పట్టణంలోని శ్రీ సాయి రాఘవేంద్ర ట్రేడర్స్ ఆధ్వర్యంలో భారతి సిమెంట్ కంపెనీ రాయలసీమ డిప్యూటీ మేనేజర్ ప్రతాప్ రెడ్డి, టెక్నికల్ హెడ్ ఓబుల్ రెడ్డి, కరణం దేవేంద్ర రెడ్డి, కర్నూలు జిల్లా అసిస్టెంట్ మేనేజర్ ఇక్బాల్, టెక్నికల్ ఆఫీసర్ ఉదయ్ కిరణ్ ,పట్టణ సీఐ శ్రీనివాసులు, రూరల్ ఎస్సై శ్రీనివాసులు కలసి బరికేడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా భారతి సిమెంట్ కంపెనీ రాయలసీమ డిప్యూటీ మేనేజర్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా భారతి సిమెంట్ తరపున రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ప్రతి ఏడాది ఏదో ఒక రూపంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈ ఏడాది ట్రాఫిక్ రూల్స్ గురించి ప్రజలలో అవగాహన కల్పించి ప్రమాదాల నివారించే చర్యలో భాగంగా బారికేడ్లను వితరణగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 15 భారీ బారికేడ్లను రూరల్ పోలీస్ స్టేషన్ పరిధికి 5 భారికేడ్లను వితరణగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణకు బారికేడ్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు . ఈ బార్కెట్ల వల్ల ట్రాఫిక్ నియంత్రణ రోడ్డు ప్రమాదాలు నివారణకు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. పోలీసులు రఘునాథ్, శివప్రసాద్, భారతి సిమెంట్ కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆ పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 103వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ స్పోప్ పర్సన్ సల్లా నాగరాజు టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహుడు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సల్లా మాట్లాడుతూనందమూరి తారక రామారావు గారు తెలుగు సినిమా నటుడు,తెలుగుదేశంపార్టీస్థాపకుడు, ఆంధ్రప్రదేశ్‌మాజీ ముఖ్యమంత్రి. తెలుగువారు "అన్న" అని అభిమానంతో పిలుచుకొనే ఎన్.టి. రామారావు, తెలుగు, తమిళం, హిందీ, గుజరాతీ భాషలలో కలిపి దాదాపు 303 చిత్రాలలో నటించాడు. పలు చిత్రాలను నిర్మించి, మరెన్నో చిత్రాలకు దర్శకత్వం కూడా వహించాడు. అనేక పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలలో వైవిధ్యభరితమైన పాత్రలెన్నో పోషించి మెప్పించాడు.రాముడు, కృష్ణుడు వంటి పౌరాణిక పాత్రలతో తెలుగు వారి హృదయాలలో శాశ్వతంగా, ఆరాధ్య దైవంగా నిలచిపోయాడు అని కొనియాడారు.వీరంరెడ్డి భాస్కర్‌రెడ్డి సిమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు టైలర్ భాష, చోటు, కామిశెట్టి రమేష్, బాల దస్తగిరి, కాశినేని, ఓబులేసు, దస్తగిరి, ఫారుక్, రమణ, హసేన్, సుధాకర్ రెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బండి రస్తాను అడ్డగించిన వారి పై తహశీల్దారుకు ఫిర్యాదు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండలంలో కల్లుకుంట. మేకడోనా గ్రామాలకు వెళ్లే మైయిన్ రోడ్డుగుండా పోలాలకు వెళ్లే ఎద్దులబండి రస్తాపై రైతులను ఎద్దులబండ్లను వెళ్ల నీయకుండా కల్లుకుంట గ్రామానికి చెందిన నలుగురు రైతులు బోయ పెద్ద తిక్కన్న. చిన్న తిక్కన్న. బోయ చిన్న రెడ్డి. బోయ రామాంజని లపై మండల తాహశీల్దారికి ఫిర్యాదుచేసినట్లు కల్లుకుంట. మేకడోనా గ్రామాలకు చెందిన రైతులు హజరత్ వలి. నరసప్ప రాముడు.



ఉసేని,చాంద్ భాషా, సద్దాంలు బుధవారం విలేకరులకు తెలిపారు. పూర్వ కాలం నాటి నుంచి నేటి వరకు ఈరస్తా గుండా వెళ్లే వారని సుమారుగా 100 ఎకరాలు రైతులకు భూములు ఉన్నట్లువారు చెప్పారు. ప్రస్తుతం వర్షాలు కురవడంతో. విత్తనాలు నాటుకోవడానికి వెళ్ళితే ఆనల్గురు కలసి ఎవ్వరిని వెళ్ళనీయకుండాదారినితవ్వి ముళ్ళ కంపను అడ్డు వేశారని దీంతో పోలాల్లో విత్తనాలు ఏవిధంగా విత్తుకోవాలనితహశీల్దారు మీరైన జోక్యం కల్పంచుకొని రైతులకు బండి రస్తాను విడిపించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున గొడవలు జరిగే అవ కాశం ఉందని వారు తెలిపారు. తహశీల్దా రుకు వినతి పత్రం అందజేసినట్లు రైతులు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధికి మండల స్థాయి అధికారులు సహకరించాలి.. ఎంపీపీ




**తుగ్గలి,మేజర్ న్యూస్ :** గ్రామాల అభివృద్ధికి మండల స్థాయి అధికారులు పూర్తిగా సహకరించాలని మండల పరిషత్ అధ్యక్షులు రాజ పోటీ రామాంజనమ్మ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన సుగ్రీలలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ రామాంజనమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధికి అందరూ సహకారము అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వమోహన్, జడ్పిటిసి పులికొండ నాయక్, వైస్ ఎంపీపీలు ఎర్ర నాగప్ప, మల్లికార్జున్ రెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

**ఎంపీపీ రామాంజనమ్మకు సన్మానం :** తుగ్గలి మండల పరిషత్ అధ్యక్షులు రామాంజనమ్మను, భర్త రాచపోటి హనుమంతను ఎంపీడీవో విశ్వ మోహన్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి,పంచాయతీ కార్యదర్శులు గోపాలు, రాజు నాయక్, వెంకటేష్ కార్తీక్ మండల పరిషత్ సిబ్బంది బుధవారము మండల పరిషత్ కార్యాలయంలో వారిని ఘనంగా



సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రామాంజనమ్మ మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకారము అందించాలన్నారు. అదేవిధంగా కామ సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది గ్రామాలలో సమస్యలను పరిష్కరించడానికి వారు సహకారం పూర్తిగా అందించాలని కోరారు.

# తెలుగుజాతి కీర్తి అన్న ఎన్టీఆర్

- కర్నూలు జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి
- ఆదోనిలో ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళుర్పిస్తున్న దృశ్యం

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** 'తెలుగోడి సత్తా ప్రపంచ నలుమూలలా ఘనంగా చాటి చెప్పిన తెలుగుజాతి కీర్తి అన్న ఎన్టీఆర్' అని కర్నూలు జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి అన్నారు. బుధవారం ఆదోనిలో భూపాల్ చౌదరి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ర్యాలీగా బయల్దేరి వెళ్లి ఎన్టీఆర్ సర్కిల్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా భూపాల్ చౌదరి మాట్లాడుతూ.. ఎన్టీఆర్ జయంతి అంటే తెలుగు జాతికే ఒక పండుగ రోజన్నారు. ప్రతి ఒక్కరూ స్మరించుకునే రోజు. ఒకే వ్యక్తి రెండు రంగాల్లో రారాజుగా రాణించడం చరిత్రలో మనమెక్కడా చూడలేదన్నారు. దేశ రాజకీయాల్లో, సినీలాకాశంలో ఎన్టీఆర్ అంతటి ప్రజాకర్షక నాయకుడు ఇప్పటివరకూ లేడని చెప్పారు. పార్టీ పెట్టి కేవలం 9 నెలల్లోనే ముఖ్యమంత్రి అయ్యి ఎన్టీఆర్ చరిత్ర సృష్టించాడని గుర్తు చేశారు. ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదని.. ఓ మహాశక్తిఅని కొనియాడారు. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు' అనే అన్నగారి నినాదంతో తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు రంగస్వామి నాయుడు, రామస్వామి, యువ నాయకులు సిద్దార్థ నాయుడు, మల్లిఖార్జున, జయరాం కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం

**పత్తికొండ,మేజర్ న్యూస్ :** వార్డులలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని మాజీ ఎంపిపి నాగరత్నమ్మ,ఈఓ నరసింహులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ సర్పంచ్ కొమ్ము దీపిక అధ్యక్షతన నిర్వహించారు. గ్రామ సభ సాదాసీదాగా జరిగింది. ఈ సభలో వార్డుమెంబర్లు ఆయా వార్డులకు సంబంధించిన సిసి రోడ్లు తాగునీటి కొళాయిలు, డ్రైనేజీ, పైపులైన్లు, విద్యుత్‌స్తంభాలు తదితర సమస్యల గురించి చర్చించారు. అనంతరం ఈఓ నరసింహులు మాట్లాడుతూ, పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. వార్డుల్లో చెత్త చెదారాన్ని ఎప్పటికప్పుడు తీసి వేయాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు నాగరత్నమ్మ, వార్డు మెంబర్లు పాల భాష,సుంకన్న, మంగలి లింగన్న, గుండు మహ్మద్, టైలర్ చిన్న రంగన్న, సురేంద్ర, వార్డు మెంబర్లు సిబ్బంది పాల్గొన్నారు.



# జనసేన కార్యాలయంలో ఇరిగెల జన్మదిన వేడుకలు




**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం నందు తాలూకా జనసేన పార్టీ ఇంచార్జ్ ఇరిగెల రామ పుల్లారెడ్డి జన్మదినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసి తాలూకా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరిగెల కుటుంబం బాగుండాలని కాలభైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించడం జరిగిందిఅన్నారు.భవిష్యత్తులో మా సోదరుడు ఇరిగల రాంపుల్లారెడ్డి రాజకీయంగా ఉన్నత పదవులు అలంకరించి ప్రజాసేవలో ఇంకా ఎక్కువగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఇంచార్జ్ ఎం ఎస్ మహబూబ్ హుస్సేన్ ,ఉయ్యాలవాడ మండల నాయకులు కె బాబు, సజ్జల నాగేంద్ర ,రంగస్వామి ఆచారి, మిద్దె రామ పుల్లయ్య, అంబటి వీర నారాయణ రెడ్డి,కృష్ణారెడ్డి , జనసేన తాలూకా ఎస్సీ సెల్ నాయకులు డాలు రత్నమయ్య జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ధ్యానం, యోగా తోనే మనస్సు తేలిక పడుతుంది



ధ్యానం చేస్తున్న ఎంపీడీవో, సిబ్బంది

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ధ్యానం, యోగా తోనే ప్రతి ఒక్కరికి మనస్సు తేలిక పడుతుందని ఎంపీడీవో మణి మంజరి, ఈవోఆర్డీ అనంతశయన అన్నారు. బుధవారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్బంగా రెండవ రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఉద్యోగులు, అధికారులు ధ్యానం చేశారు. ఈ సందర్బం గాఎంపీడీవో మణిమంజరి మాట్లాడు తూ ప్రభుత్వం జూన్ 21 వరకు ఏపీని యోగాంధ్ర గా గుర్తించిందని అందుకు గాను ప్రతి గ్రామంలో యోగా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. యోగా, ధ్యానం ద్వార కలిగే లాభాలను ఆమె మివరించారు. త్వరలో ప్రతి మండలం నుంచి ఇద్దరిఉద్యోగులను ఎంపిక చేసి వారికి యోగా గురించి ట్రైనింగ్ ఇస్తారని వారు మండలాలో ప్రతి గ్రామం నుంచి ఇందరిని ఎంపిక చేసి వారికి యోగా గురించి ట్రైనింగ్ ఇస్తారని వారు గ్రామంలోని ప్రజల చే యోగా కార్యక్రమం నిర్వహించాలని యోగా ద్వార జరిగే లాభాలు వివరించాలని తెలిపారు. ఈ కార్య క్రమం అంతా జూన్ 21 లోపు పూర్తి చేయాలన్నారు. పలు గ్రామాల కార్యదర్శులు, వెలుగు సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహానాడుకు బయలుదేరిన టీడీపీ నాయకులు



మహానాడుకు బయలుదేరిన తెదేపా నాయకులు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఈనెల 27 నుంచి 29 వరకు కడపలో జరగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడుకు స్థానిక టీడీపీ సీనియర్ నాయకులు సూరం భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన అనుచరులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో బుధవారం కడపకు తరలి వెళ్లారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా కడపలో మూడు రోజులపాటు జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు. అన్న ఎన్టీఆర్ అడుగుజాడల్లోనే రాష్ట్రంలో సీఎం చంద్రబాబు కూడా పరిపాలన కొనసాగిస్తున్నారని భాస్కర్ రెడ్డి తెలిపారు.

# యుగపురుషుడు టీడీపీ పార్టీ వ్యవస్థాపకులు ఎన్టిఆర్..



**డోన్‌రూరల్,మేజర్‌న్యూస్‌:** తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన యుగపురు షుడు కీశే.నందమూరి తారకరామారావు అని తెలుగుదేశం పార్టీ డోన్ పట్టణ అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువనేత ధర్మవరం మన్నె గౌతమ్‌రెడ్డిలు అన్నారు. కీశే.ఎన్టిఆర్ 102వ జయంతి వేడుకలను పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని స్థానిక ఎంఎస్ఆర్ కార్యాలయం నందు ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుజాతి గర్వపడేలా నలు దిక్కులా తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడిన వ్యక్తి ఎన్టిఆర్ అన్నారు. నేటి రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయుడిగా, తెలుగుజాతి ముద్దుబిడ్డగా కీశే. ఎన్టిఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అలాంటి వ్యక్తి చూపిన బాటలో నేడు ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నడిచి, తెలుగోడి ఆత్మగౌరవాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆర్ఈ.రాఘవేంద్ర, ప్యాపిలి మండల టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, రాష్ట్ర లీగల్ సెల్ మెంబర్ మధుసూదన్‌గౌడ్, నంద్యాల జిల్లా టిఎన్‌టియుసి అధ్యక్షులు అజీజ్, పట్టణ బీసిసెల్ అధ్యక్షులు చక్రపాణిగౌడ్, పట్టణ టిడిపి తెలుగుయువత ప్రధాన కార్యదర్శి సిటికేబుల్ కిరణ్, నాయకులు శేఖర్‌గౌడ్, కొచ్చెర్వు మహేశ్వరరెడ్డి, బిఎడ్.భాషా, పార్థసారధిరెడ్డి(పార్థు), కార్యకర్తలు, ఎన్టిఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

గురువారం | 29 మే 2025

# జోరుగా పత్తి విత్తు సాగు

- వర్షానికి పదునైన పొలాలు
- ప్రారంభమైన తొలకరి వానలు
- మంత్రాలయంలో 32వేల ఎకరాల్లో పత్తి సాగు



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** తొలకరి వానలు పడడంతో పొలాలు పొదును కావడంతో రైతులు పత్తి విత్తనం సాగు చేస్తున్నారు. మంత్రాలయం మండల పరిధిలోని బూదురు, సూగూరు, చిలకలడోన, సుంకేశ్వరి, రచ్చుమర్రి, మాలపల్లి, వగరూరు, తిమ్మాపురం, తదితర గ్రామాల్లో బుధవారం పత్తి విత్తనాలను నాటారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జీరా గణేష్ మాట్లాడుతూ, తొలకరి వానలు పడడంతో మే నెలలో పత్తి విత్తనాలు నాటుకోవచ్చున్నారు. నాటుకోవడం కూడ మంచిదేనన్నారు. ప్రస్తుతం మంత్రాలయం మండలంలో ఈ ఖరీఫ్ సీజన్లో సుమారు 32వేల ఎకరాల్లో పత్తి పంటను సాగు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో మిరప 8వేల ఎకరాలు సాగు చేయడం జరిగిందని, ఈ సారి మాత్రం 4వేల ఎకరాలకే పరిమితం అయ్యేటట్లు కనిపిస్తుందన్నారు. పత్తి నాటు వేసిన తరువాత మూడు రోజుల్లో వర్షం వస్తే మొలకెత్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రోహిణి కార్తెలో పత్తి విత్తనం సాగు చేస్తే దిగుబడి అధికంగా వస్తుందని నమ్మకం రైతుల్లో ఉంది.

# సీమ జిల్లాలను సస్యశ్యామలం చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్

- దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు
- తెలుగువారి ఖ్యాతిని చాటిచెప్పిన మహనీయుడు






**నంద్యాల కల్చరల్, మేజర్న్యూస్ :** తెలుగువారి ఖ్యాతిని దేశ నలుమూలల చాటిచెప్పిన గొప్ప మహనీయ వ్యక్తి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని జిల్లా కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నందమూరి తారకరామారావు 102వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్వో రాము నాయక్, పర్యాటక శాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ తెలుగు ఖ్యాతిని దేశ నలుమూలల వ్యాప్తి చేయడానికి నందమూరి తారకరామారావు ఎంతో కృషి చేశారన్నారు. ఆయన జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. ఎన్టీ ఆర్ గొప్ప నటుడిగా ఎన్నో చిత్రాల్లో నటించారని ఇప్పటికి కూడా మేజర్ చంద్రకాంత్, మిస్సమ్మ, గుండమ్మ కథ చిత్రాలు అందరి మనస్సుల్లో చిరస్థాయిగా గుర్తు ఉండిపోయారన్నారు. ఎన్టీఆర్ నుంచి సమయపాలన, మంచితనం ఇచ్చిన మాటను తప్పకపోవడం లాంటి సుగుణాలు వారిలో ఎన్నో ఉన్నాయని, వాటిని యువత స్ఫూర్తిగా తీసుకుని వారి జీవితాలకు అన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కోస్తా జిల్లాలకు ధీటుగా రాయలసీమ జిల్లాలు ముందుండాలన్న ఆలోచనతో జిల్లాలో పోతిరెడ్డిపాడు, బనకచర్ల ప్రాజెక్టులను నిర్మించి సీమను సస్యశ్యామలం చేసేందుకు అవిరాళ కృషి చేశారన్నారు. సీఎంగా ఉన్నప్పుడు దేశ స్థూల దేశీయోత్పత్తి పెంచడానికి ఎంతో దోహదపడిందన్న విషయాలను రాష్ట్ర న్యాయ, మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్రెడ్డి, వారి నుంచి తెలుసుకోవడం జరిగిందని కలెక్టర్ గుర్తు చే సుకున్నారు. జిల్లాకు కలెక్టర్గా వచ్చినప్పటి నుంచరి ఎన్టీఆర్ గురించి ఎన్నో విషయాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. అంతకు ముందు సూరన సారస్వత సంఘం అధ్యక్షుడు గెలివి సహదేవుడు, శ్రీనివాసరెడ్డిబ, జిల్లా అధికారులు ఎన్టీఆర్ గురించి పలు అంశాలను ప్రస్తావించారు. అనంతరం బాల్భవన్ విద్యార్థినిలు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థినులకు జాయింట్ కలెక్టర్ బహుమతి ప్రధానం చేశారు.

# ఓటరు నమోదు కార్యక్రమం నిరంతర ప్రక్రియ – కలెక్టర్ రంజిత్ బాషా



ప్రజాప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్

**కర్నూలు, మేజర్న్యూస్ ప్రతినిధి :** ఓటరు నమోదు కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పేర్కొన్నారు. బుధవారం కలెక్ట రేట్లోని తన చాంబర్లో రాజకీయ పార్టీల ప్రతినిధుల తో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్స్టేషన్కు బిఎల్ఓ ప్రభుత్వం తరుపున ఉంటారని, రాజకీయ పార్టీల తరుపున బిఎల్ఏ ద్వారా అర్హులైన వారితో దరఖాస్తు చేయించి ఓటరుగా నమోదును చేయించాలన్నారు. ఆన్లైన్ ద్వారా ఎప్పుడైనా ఓటరుగా నమోదు చేయించుకోవచ్చని ప్రతినిధులకు తెలియజేశారు. బిఎల్ఓల ద్వారా 15రోజులకోసారి పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమం చేపడతామన్నారు. హిజ్రాలకు ఓటు హక్కును కల్పించామని, మిగిలిన వారు చిరునామాలు అన్నీ సేకరించుకొని ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఓటు హక్కు కల్పించడానికి కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. 18సం॥లు నిండిన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్, బిజెపి, బిఎస్పి, జనసేన పార్టీల తరుపున మాలిక్ బాషా, సాయి ప్రదీప్, అరుణ్ కుమార్,మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన పొగాకును కొనుగోలు చేయాలి – జెసి నవ్య



**కర్నూలు, మేజర్న్యూస్ ప్రతినిధి :** జిల్లాలో రైతులు పండించిన పొగాకును తక్షణమే కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ డా. బి నవ్య పొగాకు కంపెనీలను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో పొగాకు కొనుగోలు కంపెనీల ప్రతినిధులు, జిల్లా వ్యవసాయాధికారి, వ్యవసాయ శాఖ అధికారులతో జెసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ రైతులు పండిం చిన పొగాకు వర్షాల కారణంగా తడిస్తే పొగాకు క్వాలిటీ తగ్గుతుందని కావున జిల్లాలో రైతులు పండించిన పొగాకును తక్షణమే కొనుగోలు చేసి రైతులకు సహకరించాలని పొగాకు కంపెనీల ప్రతినిధులకు తెలియజేశారు. ఎస్సిఏపి(సిరి పొగాకు)కు సంబంధించి కొనుగోలు కేంద్రాన్ని ఎక్కువ పంట పండించిన ప్రాంతాల్లో ఏర్పాటు చేసి పొగాకు కొనుగోలు చేయాలని జిపిఐ కంపెనీని ఆదేశించారు. బిడీ పొగాకు, నాటు రకం పొగాకును కూడా పూర్తిగా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని ఐటిసి, జిపిఐ, విఎస్టి, అలైన్స్, పిటిపి లి. కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. ఈ విషయంపై పొగాకు కంపెనీ ప్రతినిధులు రైతుల వద్ద నుండి పొగాకును కొనుగోలు చేసిన తక్షణమే రైతు నుండి పొగాకును కంపెనీలకు తరలించుకోవాలని కంపెనీ ప్రతినిధులకు జెసి తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి వరలక్ష్మి, సహాయ వ్యవసాయ సంచాలకులు సాలు రెడ్డి, కర్నూలు డివిజన్ మండల వ్యవసాయ అధికారులు, వివిధ పొగాకు కొనుగోలు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కుంభాభిషేక మహోత్సవంలో శ్రీ హంపి విద్యారణ్య పీఠాధిపతులు



పీఠాధిపతి ఆశీస్సులు పొందుతున్న మాజీ ఎమ్మెల్యే గంగుల నాని, జనసేన అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్న కందుకూరు సమీపంలో వెలసిన శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో జరుగుతున్న జీర్ణోధారణ మహాకుంభాభిషేక మహెూత్సవానికి చిన్న కందుకూరు గ్రామస్తుల పిలుపుమేరకు శ్రీశ్రీ హంపి విద్యారణ్య పిఠాధిపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కుంభాభిశేకంలో పాల్గొని దర్శనానికి వచ్చిన భక్తులను ఆశీర్వదించారు. అనంతరం భక్తులకు అనుగ్రహవాభాషణం చేశారు.

**హంపి పీఠాధిపతి ఆశీస్సులు పొందిన మాజీ ఎమ్మెల్యే గంగుల :** కాలభైరవ స్వామి ఆలయ జీర్నోద్దారణ కుంభవిశేక మహెూత్సవంలో ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల నాని, వైకాపా నాయకులు భూమా కిషోర్ రెడ్డిలు పాల్గొన్నారు. వారు ఆలయం వద్దకు చేరుకోగానే గ్రామస్తులు వారిని సాధనంగా ఆహ్వానించారు. కాలభైరవ స్వామి దర్శించుకున్న అనంతరం హంపి విద్యారణ్య పీఠాధిపతులను దర్శించుకుని ఆశీర్వాదం పొందారు.

**కాలభైరవ స్వామి దర్శించుకున్న ఇరిగెల సోదరులు :** ఆళ్లగడ్డ మండలం చిన్న కందుకూరు గ్రామంలోని శ్రీ కాలభైరవ స్వామి ని ఇరిగెల సోదరులు, జనసేన పార్టీ నాయకులు ఇరిగెల రామచంద్రారెడ్డి, జనసేన తాలూకా అధికార ప్రతినిధి ఇరిగేల సూర్యనారాయణ రెడ్డి లు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారు ఆలయం వద్దకు చేరుకోగానే గ్రామస్తులు వారిని సాదరంగా ఆహ్వానించారు. కాలభైరవ స్వామి దర్శనం అనంతరం శ్రీ శ్రీ శ్రీ హంపి విద్యారణ్య భారతి పీఠాధిపతులను దర్శించుకుని వారి ఆశీస్సులను పొందారు. ఈ కార్యక్రమంలో నరసింహ, కే బాబు, మిద్దె రాం పుల్లయ్య, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**కర్నూలు క్రైం, మేజర్న్యూస్ :** నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో కర్నూలు డిఎస్పీ జె బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టి రామారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల కోసం పాలనాపరంగా పలు సామాజిక సంస్కరణలు అమలు చేసిన ఘనత ఎన్టిఆర్కే దక్కుతుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా సేవలందించడంతో పాటు చలనచిత్రాల్లో, నిజ జీవితంలో తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని, కీర్తిని ప్రపంచ వేదికపై చాటిచెప్పిన మహనీయుడు ఎన్టిఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నారాయణ, ఏఆర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇన్ఛార్జీ కమీషనర్గా వెంకట దాస్



ఇన్చార్జ్ కమీషనర్ వెంకట దాస్

**నంద్యాల, మేజర్న్యూస్ బ్యూరో :** నంద్యాల మున్సిపల్ ఇన్చార్జ్ కమీషనర్గా వెంకట దాస్ను బాధ్యతలు చేపట్టారు. నంద్యాల కమీషనర్ నిరంజన్రెడ్డి మంగళవారం తీవ్ర అస్వస్థతకు గురైన విషయం పాఠకులకు విధితమే. ఆయన ప్రస్తుతం ఇండస్ గుండె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నంద్యాల అసిస్టెంట్ కమీషనర్గా పని చేస్తున్న వెంకట దాస్కు ఇన్చార్జి కమీషనర్గా బాధ్యతలు బుధవారం స్వీకరించారు.